క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఒలింపిక్ సంఘ సభ్యులు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్‌గాంధీ హనుమంతును శుక్రవారం జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు కలెక్టర్‌ను సన్మానించారు. ఈసందర్భంగా ఈగ సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఒలింపిక్ సంఘ భవనం అవసరమని, కలెక్టర్ మైదానం వద్ద ఆడిటోరియం నిర్మిస్తున్నందున, నూతన మైదానం నిర్మించిన తర్వాతనే గ్రౌండ్ స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా హామీ ఇచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్, జిల్లా సెపక్‌తక్రా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

టీబీ నివారణపై అవగాహన



నిజామాబాద్‌సిటీ: జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీబీ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎంహెచ్‌వో సుదర్శనం కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. జిల్లా టీబీ కో–ఆర్డినేటర్ రవిగౌడ్, సూపర్‌వైజర్ ఆనంద్, శ్యామల, యాహియా, విజయమాల పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, కొండూర్ గ్రామాల్లో శుక్రవారం గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను వేసినట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. రెండు గ్రామాల్లో 2272 గొర్రెలు, 794 మేకలకు మందులను వేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు గంగాదాసు, నర్సారెడ్డి, సిబ్బంది చంద్రశేఖర్, సతీష్, రంజిత్, మౌనిక, మమత, గొర్రెల పెంపకందారులు ఉన్నారు.

ప్రదీప్ కుటుంబాన్ని ఆదుకోవాలి



ధర్పల్లి: ఇటీవలే హైదరాబాదులో కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు ప్రదీప్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని ఇందల్‌వాయిలోని యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాలుడి ఆత్మకు శాంతి చేకూర్చాలని శుక్రవారం వారు ఇందల్‌వాయిలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి నివాళులు అర్పించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

నోటీసులను ఉపసంహరించుకోవాలి

నవీపేట: లింగమయ్య గుట్ట కాలనీలో నివాసముంటున్న నిరుపేదలకు తహసీల్దార్ జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. సొంతిళ్లు లేని నిరుపేదలు గత 15 ఏళ్లుగా లింగమయ్య గుట్టలోని ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారని పేర్కొన్నారు. వీరికి ఇంటి నంబర్లు, కరెంట్ కనెక్షన్లు తదితర వసుతులు కల్పించారని పేర్కొన్నారు. తాజాగా తహసీల్దార్ వీరికి నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

సామాజిక తనిఖీ

మాక్లూర్: ఉపాధి హామీ పనులపై శుక్రవారం ఎంపీడీవో ప్రాంగణంలో డీఆర్‌డీవో చందర్‌నాయక్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ జరిగింది. డిసెంబర్ 1, 2019 నుంచి మార్చి 31, 2022 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ చేశారు. ప్రత్యేక బృందం ఫిబ్రవరి 8, 2023 నుంచి ఫిబ్రవరి 23, 2023 వరకు గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్ల వద్ద రికార్డులను స్వాధీనం చేసుకొని కూలీలను కూడా అడిగి తగిన సమాచారం సేకరించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో క్రాంతి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం ఓంకార్ పాల్గొన్నారు.

డ్రెయినేజీల సమస్య తీరేదెన్నడో?

- ముబారక్‌నగర్‌లో ఇళ్ల మధ్య నిలిచిన మురికినీరు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు



అధ్వానంగా మారిన మురికి కాలువ



ముబారక్‌నగర్‌లో ఇళ్ల మధ్య నిలిచిన మురికినీటిలో పందుల సంచారం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని ఇళ్ల మధ్యనే మురికి కూపాలు ఏర్పడుతున్నాయి. ముబారక్ నగర్ చుట్టుపక్కల రోజురోజుకు గృహ సముదాయాలు పెరుగుతుండడంతో డ్రెయినీ సమస్య తీవ్రమవుతోంది. కొన్నేళ్లుగా సమస్యలు ఇలానే కొనసాగుతున్నాయి.

దోమలు, పందుల స్వైర విహారం..

ముబారక్ నగర్ నుంచి బయట ప్రాంతానికి డ్రెయినేజీ నీరును తీసుకువెళ్లేందుకు ప్రధాన కాలువలు లేవు. దీంతో మురికినీరు రోడ్లపై నిలుస్తుంది. అలాగే ఈ ప్రాంతంలో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో కాలనీవాసులు తరచు అనారోగ్యాలకు గురవుతున్నారు. కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు సరిపడ అందుబాటులో లేవు. కాలనీలోని ఖాళీ స్థలాలు మురికినీటి కూపాలుగా మారుతున్నాయి. అయినా పాలకులు, అధికారులు ఎవరూ కూడా పట్టించుకోవడం లేదు. పెద్దమ్మ తల్లి రోడ్డుకు వెళ్లే ప్రాంతంలో గతంలో మేయర్ డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏడాది గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. లక్ష్మీ ప్రియనగర్ రెండు, మూడు, జనప్రియ నగర్ కాలనీ, ముబారక్ నగర్ శివారు ప్రాంతం డ్రెయినేజీ వ్యవస్థ లేక అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి జరగడం లేదు..

నగరం కార్పొరేషన్ స్థాయికి ఎదిగినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికీ నగరంలోని కొన్ని కాలనీల్లో డ్రెయినేజీలు లేకపోవడం సిగ్గుచేటుగా ఉంది. నగరంలో అభివృద్ధి జరగడం లేదు. కానీ నగర పాలకవర్గం నిధులు మాత్రం ఖర్చు చేస్తోంది.

–వేణురాజ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు

శివాజీ విగ్రహాలతో రాజకీయం



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోనే బీఆర్‌ఎస్ నాయకులకు శివాజీ విగ్రహాలు గుర్తుకొస్తున్నాయని, రాజకీయాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఆరోపించారు. నగరంలోని 27వ డివిజన్‌లో శుక్రవారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తికేంద్రం స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. 9 ఏళ్లుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు కనీసం పూలదండలు వేయని వారు.. ఎన్నికల కోసం హడావుడి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, జిల్లాలో ప్రజాప్రతినిధుల స్కాములు, అవినీతి బాగోతాలు రోజుకొకటి బయటపడుతున్నాయన్నారు. దొంగ పాస్‌బుక్కులను తయారు చేసి, అక్రమాలకు పాల్పడుతున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్‌చేశారు. లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ దందాపై ఉన్న చిత్తశుద్ధి.. అభివృద్ధిపై లేదని విమర్శించారు. నగరంలో కుక్కలు, కోతుల బెడత తీవ్రంగా ఉందన్నారు.నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే గణేష్‌గుప్తా శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే నగర సుందరీకరణ సాధ్యమని, రాష్ట్రంలో బీజేపీకి అవకాశమివ్వాలని ప్రజలను కోరారు. నాయకులు చిరంజీవి, బూత్, శక్తి కేంద్రాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో..

నగరంలోని 11వ డివిజన్‌లో శుక్రవారం శక్తికేంద్రం కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పేదల కోసం తన జీవితాన్ని ప్రధాని మోదీ అంకితం చేశారని పేర్కొన్నారు. కమీషన్ల కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దింపేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు నారాయణ యాదవ్, పుట్ట వీరేందర్, సురేష్‌బాబు, హైమద్, నరేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి





తెయూలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు.. నగరంలో..

తెయూ(డిచ్‌పల్లి): కాకతీయ మెడికల్ కాలేజీలో సీనియర్ వేధింపుల కారణంగా ఆత్మహత్యకు యత్నించిన వైద్య విద్యార్థిని ప్రీతికి న్యాయం చేయాలని, నిందితుడు సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ మాట్లాడుతూ.. సైఫ్ వేధింపులపై ప్రీతి ఫిర్యాదు చేసినా కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన లు చేపడతామని హెచ్చరించారు. ఏబీవీపీ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, నాయకులు సింహాద్రి, ప్రసాద్, మహర్షి, పావని, అనూష పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: మెడికో ప్రీతిపై వేధింపులకు పాల్పడిన సైఫ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా విస్తారక్ నైతం మహేష్ డిమాండ్ చేశాడు. ఈమేరకు శుక్రవారం ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలో రాస్తారోకో చేపట్టారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు భుక్యాసాయికుమార్, సునీల్, సంజీవ్, ప్రవీణ్, తెడ్డు అభిలాష్, సరిత, అక్షయ, స్వాతి పాల్గొన్నారు.

సమాచారం..

26న మెగా శాఖాహార ర్యాలీ



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈనెల 26న మెగా శాఖాహార ర్యాలీ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జ్ఞాన పిరమిడ్ సెంటర్ అధ్యక్షుడు నల్ల గంగారెడ్డి తెలిపారు. నగరంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఉదయం 9గంటలకు పాలిటెక్నిక్ కళాశాల నుంచి పూలాంగ్‌లోని టీటీడీ కల్యాణ మండపం వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ప్రజలు ర్యాలీలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యక్షులు సాయికృష్ణరెడ్డి, రాజు, దయానంద్, అంజయ్య, రాజశేఖర్, సాయిబాబా, శ్రీనివాస్, శంకర్, స్వామి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం అశోక్‌ఫారంలోగల వేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం శ్రీవారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి



ధర్పల్లిలో మాట్లాడుతున్న ఆర్‌ఎం ఉషాదేవి

ధర్పల్లి: ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకొని, సురక్షిత ప్రయాణం చేయాలని ఆర్‌ఎం ఉషాదేవి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రజల వద్దకు ఆర్టీసీ బస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌ఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజలకు అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. ప్రజలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ కావడానికి బస్సు ట్రాకింగ్ సిస్టం రూపొందించిందని పేర్కొన్నారు. దివ్యాంగులకు 50శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. గతంలో నిజామాబాద్ నుంచి సిరికొండ వరకు నడిపిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఫోర్‌స్టాప్‌ను పునరుద్దించాలని ఎంపీపీ సారికరెడ్డి ఆర్‌ఎం కోరారు. ఎక్స్‌ప్రెస్ సేవలను మళ్లీ తిరిగి ప్రారంభిస్తామని ఆర్‌ఎం పేర్కొన్నారు. అనంతర ఆమె ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశీలించారు. నిజామాబాద్ డిపో డీఎం ఆనంద్, సర్పంచ్ ఆర్మూర్ బాలరాజ్, కంట్రోలర్ గంగాధర్ ఉన్నారు.

పీఆర్సీ అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ శాఖ ఉద్యోగులకు నూతన పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ శాఖ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రఘునందన్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట జేఏసీ, 1104 యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులకు గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి రావల్సిన నూతన పీఆర్సీపై ఇప్పటికీ ఎలాంటి స్పష్టత లేదన్నారు. ప్రభుత్వం స్పందించి పీఆర్సీని ప్రకటించాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కన్వీనర్ బలేష్ కుమార్, కోచైర్మన్ పుదరి గంగాధర్, రాజేందర్‌రెడ్డి, సురేష్‌కుమార్, గంగారాం నాయక్, రాజేందర్, సరిత, అనిత, నిజామొద్దీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అవినీతిపరులపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌నాగారం: బోధన్‌లోని ఎక్రా మోడల్ స్కూల్‌లో జరుగుతున్న అవినీతిపై, అవినీతిపరులపై అధికారులు చర్యలు తీసుకోవాలని మైనారిటీ నేత రజాక్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. పాఠశాలలో అవినీతికి పాల్పడుతున్న ఉమేర ఉస్మానీ, ఆమె భర్త ఉపాధ్యాయుడు సయ్యద్ రబ్బీనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ





కంజర్‌లో రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు.. పెద్దవాల్గోట్ గ్రామంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామంలోగల ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మహాలక్ష్మీ ఆలయం వరకు సీసీ రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ భరత్, ఎంపీటీసీ శ్రావణ్ భూమిపూజ చేసి, ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి మంజూరైన రూ.10లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మండల నాయకులు కన్నీరాం, ఉపసర్పంచి అరికెల చిన్నారెడ్డి, గుడి ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్, మోహన్‌రెడ్డి, సురేష్, శంకర్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని సర్పంచ్ గంగాదాసు తెలిపారు. ఎంపీటీసీ గంగవ్వ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఉపసర్పంచ్ జనార్దన్, కిషన్‌రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ నిర్మాణానికి..



డిచ్‌పల్లి: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శుక్రవారం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఆరే క్షత్రియ సంఘం, గ్రామపెద్దల భూమిపూజ నిర్వహించారు. జిల్లా శివాజీ సేన అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, ఆరే క్షత్రియ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ రావు, సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మంత్రి అభినందన

నిజామాబాద్‌నాగారం: జిల్లా నుంచి సీనియర్ జోనల్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబర్చిన నూతనను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో నిఖిత వంద మీటర్లు, 200 మీటర్లు, 3 కేఎం, 1500 మీటర్లలో పతకాలు సాధించినందుకు శుక్రవారం మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వీరిద్దరు గిరిరాజ్ కళాశాలలో చదువుతున్నారు. పీడీ బాలమణి, హెచ్‌వోడీ దండుస్వామి పాల్గొన్నారు.





రూ.17 కోట్ల 83లక్షలతో భీమ్‌గల్ బడ్జెట్ ప్రతిపాదనలు



భీమ్‌గల్: మున్సిపల్ కార్యాలయంలో 2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అకౌంటెంట్ బడ్జెట్‌కి సంబంధించి వివరాలు సభ్యులకు తెలియజేస్తూ 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సొంత నిధులు రూ.3 కోట్ల 5 లక్షలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు క్యాపిటల్ గ్రాంట్ ద్వారా రూ.14 కోట్ల 63 లక్షలు, డిపాజిట్‌లు రూ.15 లక్షలు కలిపి మొత్తం రూ.17 కోట్ల 83 లక్షలు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని సర్వే నంబర్– 27 రథం చెరువు, సర్వే నంబర్–544లో ఉన్న మొగిలి చెరువు, మిర సాగర్ పరిధిలో కబ్జా అయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని కౌన్సిలర్లు తహసీల్దార్ శ్రీధర్‌కి వినతి పత్రం అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,000	వెండి (కిలో)	69,500
22 క్యారెట్స్	52,540	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	క్యాప్సికం	35	50
బెండకాయ	40	60	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	20	40
దొండకాయ	20	30	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	35	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	15	30
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– సార్– 1.30,7.30
వినరో భాగ్యము విష్ణుకథ –4.30
స్క్రీన్–2– వినరో భాగ్యము విష్ణుకథ–1.40, 7.40,10.30
స్క్రీన్–3– కొనసీమ –1.40,7.40
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– సెల్ఫీ–హిందీ–10.40,4.40,10.40
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –1.50, 7.50,10.30
స్క్రీన్–2 – సెల్ఫీ –(హిందీ)–12.00
సార్ – 3.15, 10.00
పఠాన్–హిందీ–6.30
స్క్రీన్–3– సెల్ఫీ–హిందీ–1.10,7.20
కొనసీమ–4.20,10.30
స్క్రీన్–4– మిరపకాయ–12.40,7.00
వినరో భాగ్యము విష్ణు కథ –4.00
పఠాన్ –(హిందీ)–10.20

దేవి – సార్
నటరాజ్ – యాంట్–మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్ – వాల్తేరు వీరయ్య
శ్రీదేవి – కింగ్
విజయ్ – వినరో భాగ్యము విష్ణు కథ

సంక్షిప్తం

'పీహెచ్‌డీ అడ్వకేట్'కు సన్మానం



ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుడు పులి జైపాల్ ఇటీవల బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా సాధించాడు. ఈసందర్భంగా నగరంలో శుక్రవారం బార్ అసోసియేషన్ సభ్యులు అతడిని సన్మానించారు. న్యాయవాదులు ఎర్రం గణపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బడా రాంమందిర్ పాఠశాలను శుక్రవారం ఎస్‌ఆర్‌పి ఉదయ్‌సుందర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం కృపాల్ సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ధర్పల్లి: ఇందల్‌వాయిలోని ప్రదీప్ కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పరామర్శించారు. ప్రదీప్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు కేపీ రెడ్డి, రాజన్న, శంకర్, రజినీకాంత్, అశోక్ ఉన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మాజీ జెడ్పీటీసీ శక్కరికొండ ధర్మపురి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పరామర్శించారు. జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దూస్‌గాంలో దంత వైద్యశిబిరం

డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం డా.శ్రీనునాయక్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి మందులు, టూత్‌పేస్ట్‌లు అందజేశారు.హెచ్‌ఎం వెంకట్‌రావ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

